0159

C

Total No. of Questions - 42

Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

Part - III

COMMERCE, Paper - I

(Telugu Version)

*Time : 3 Hours* *Max. Marks : 100*

## PART - I

( Marks 50 )

### SECTION - A

2 × 10 = 20

ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు 40 పంక్తులు మించకుండా వ్రాయుము.

1. సొంత వ్యాపారాన్ని నిర్వచించి, దాని లక్షణాలు తెలుపండి.

2. భాగస్తులలో వివిధ రకాలను వివరించండి.

3. ప్రైవేట్ కంపెనీ, పబ్లిక్ కంపెనీ మధ్య గల వ్యత్యాసాలను తెలుపండి.

4. వ్యాపార విత్తం అంటే ఏమిటి? ఒక వ్యాపార సంస్థలో దీని ప్రాముఖ్యాన్ని వివరించండి.

### SECTION - B

4 × 5 = 20

ఈ క్రింది వానిలో ఏవైనా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు 20 పంక్తులు మించకుండా వ్రాయండి

5. ఆర్థిక కార్యకలాపాలు అంటే ఏమిటి?

6. విదేశీ వర్తకంలోని రకాలను తెలపండి.

7. సొంత వ్యాపారం లోపాలు/పరిమితులను తెలపండి.

8. భాగస్వామ్యాన్ని నిర్వచించి, ముఖ్య లక్షణాలు తెలపండి.

9. వ్యవస్థాపకుడి విధులు ఏమిటి?

10. సంస్థ నమోదుకు దరఖాస్తు ఫారంతో పాటుగా దాఖలు చేయవలసిన పత్రాలు ఏమిటి?

11. MSME ల చట్టం 2006 ప్రకారం ఉత్పత్తి సంస్థలను నిర్వచించండి.

12. e-వ్యాపారం యొక్క నాలుగు లాభాలు ఏమిటి?

www.eenadupratibha.net

## SECTION - C

5 × 2 = 10

ఈ క్రింది వానిలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు 5 పంక్తులు మించకుండా వ్రాయండి.

13. రవాణా అనగా నేమి?
14. స్వదేశీ వర్తకం అనగా నేమి?
15. గిడ్డంగులు అనగా నేమి?
16. వ్యాపార వ్యవస్థ అనగా నేమి?
17. ప్రభుత్వ కంపెనీ అనగా నేమి?
18. వ్యాపార ప్రారంభధ్రువ పత్రం అనగా నేమి?
19. దీర్ఘకాలిక విత్తం అనగా నేమి?
20. e-బ్యాంకింగ్ అనగా నేమి?
21. సేవా సంస్థ అనగా నేమి?
22. e-మార్కెటింగ్ అనగా నేమి?

## PART - II

**( Marks 50 )**

## SECTION - D

1 × 20 = 20

క్రింద ప్రశ్నకు సమాధానము వ్రాయుము.

23. ఈ క్రింది ఇచ్చిన సాత్విక్ ట్రేడర్స్ వారి అంకణా నుండి 31.12.2020 తో అంతమయ్యే సంవత్సరానికి ముగింపు లెక్కలను తయారు చేయండి.

అంకణా

| డెబిట్ నిల్వలు | మొత్తం రూ. | క్రెడిట్ నిల్వలు | మొత్తం రూ. |
|---|---|---|---|
| జీతాలు | 1,000 | మూలధనం | 32,000 |
| కొనుగోళ్ళు | 20,000 | కొనుగోలు వాపసులు | 400 |
| నగదు | 5,000 | అమ్మకాలు | 25,000 |
| వేతనాలు | 1,200 | వచ్చిన డిస్కాంట్ | 1,600 |
| ఫ్యాక్టరీ అద్దె | 200 | ఋణదాతలు | 4,000 |
| బీమా | 750 | | |
| రవాణా | 400 | | |
| ఆఫీసు ఖర్చులు | 800 | | |
| అమ్మకాల రవాణా | 200 | | |
| యంత్రాలు | 10,000 | | |
| ఫర్నిచర్ | 7,000 | | |
| ఇచ్చిన డిస్కాంట్ | 450 | | |
| గుడ్‌విల్ | 9,000 | | |
| ప్రారంభ సరుకు | 2,000 | | |
| ఋణగ్రస్తులు | 5,000 | | |
| మొత్తం | 63,000 | మొత్తం | 63,000 |

www.eenadupratibha.net

సర్దుబాట్లు :

i) ముగింపు సరుకు విలువ రూ. 2,500.

ii) ముందుగా చెల్లించిన బీమా రూ. 250.

iii) చెల్లించవలసిన జీతాలు రూ. 300.

## SECTION - E

1 × 10 = 10

క్రింది వాటిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

24. క్రింది వివరాల నుండి మూడు వరుసల నగదు చిట్టా తయారు చేయండి.

| 2020 | | | మొత్తం రూ. |
|---|---|---|---|
| ఆగష్టు | 1 | చేతిలో నగదు | 6,600 |
| | | బాంకులో నగదు | 10,000 |
| | 5 | నగదు అమ్మకాలు | 1,900 |
| | 7 | స్పెన్సర్స్‌కు జారి చేసిన చెక్కు | 2,300 |
| | | వచ్చిన డిస్కౌంట్ | 200 |
| | 8 | హస్య ట్రేడర్స్ నుండి వచ్చిన నగదు | 1,900 |
| | | ఇచ్చిన డిస్కౌంట్ | 100 |
| | 15 | ఆఫీసు అవసరాల కోసం బాంకు నుంచి తీసిన నగదు | 550 |
| | 22 | నగదు కొనుగోళ్ళు | 600 |
| | 29 | బాంకులో జమ చేసిన నగదు | 800 |
| | 30 | చెక్కు ద్వారా జీతాల చెల్లింపు | 2,400 |
| | 31 | పాసు పుస్తకం ప్రకారం బాంకు చార్జీలు | 50 |

25. మెసర్స్ సంజన ట్రేడర్స్ వారి తేది 31–12–2020 నాటి బాంకు నిల్వల సమన్వయ పట్టిక తయారు చేయండి.

i) తేది 31–12–2020 నాటి నగదు చిట్టా ప్రకారం బాంకు నిల్వ రూ. 58,000/-.

ii) తేది 25-12-2020 న జారి చేసిన రూ. 25,000/- చెక్కులు, తేది 05-01-2021 చెల్లింపుకు బాంకుకు దాఖలు అయినవి.

iii) తేది 21-12-2020 న బాంకులో డిపాజిట్ చేసిన రూ. 20,000/- చెక్కు తేది 08-01-2021 న అనాదరణ పొందినది.

iv) బాంకు వసూలు చేసి క్రెడిట్ చేసిన పెట్టుబడుల పై వడ్డీ రూ. 1,500 దీనికి నగదు చిట్టాలో పద్దు లేదు.

v) పాస్‌బుక్‌లో మాత్రమే డెబిట్ అయిన బాంకు చార్జీలు రూ. 120.

26. నగదు పుస్తకం, పాస్‌బుక్ నిల్వల మధ్యగల తేడాలకు గల కారణాలు వివరించండి.



www.eenadupratibha.net

## SECTION - F

2 × 5 = 10

క్రింది వాటిలో ఏవేని రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

27. అకౌంటింగ్ వల్ల కలిగే ఏవైనా 5 లాభాలను తెలపండి.

28. ఖాతాల వర్గీకరణ ను, ఉదాహరణలతో తెలపండి.

29. క్రింది సమాచారం నుండి పవన్ ఖాతాను తయారు చేయండి.

| 2020 | | | Rs. |
|---|---|---|---|
| మార్చి | 1 | పవన్ నుండి సరుకు కొనుగోళ్ళు | 38,000 |
| | 6 | పవన్‌కు చెల్లించిన నగదు | 5,000 |
| | 10 | పవన్‌కు వాపసు చేసిన సరుకు | 1,500 |
| | 14 | చెక్కు ద్వారా పవన్‌కు చెల్లింపు | 6,800 |
| | | పవన్ ఇచ్చిన డిస్కౌంట్ | 500 |
| | 26 | పవన్ నుండి నగదుకు కొనుగోళ్ళు | 2,500 |
| | 28 | పవన్ నుండి ఫర్నిచర్ కొనుగోళ్ళు | 8,000 |

30. వివిధ సహాయక చిట్టాల గురించి వివరించండి.

31. దిగువ వివరాల నుండి సాధారణ నగదు చిట్టాను తయారు చేయండి.

| 2020 | | | Rs. |
|---|---|---|---|
| ఫిబ్రవరి | 1 | నగదు నిల్వ | 14,000 |
| | 10 | కొన్న సరుకు | 5,000 |
| | 15 | నగదుకు సరుకు అమ్మకాలు | 9,400 |
| | 17 | చెల్లించిన విద్యుత్ బిల్లు | 2,000 |
| | 18 | సొంతానికి వ్యాపారం నుండి తీసుకున్న నగదు | 1,000 |

32. అంకణా వల్ల వెల్లడి అయ్యే తప్పులను వివరించండి.

## SECTION - G

5 × 2 = 10

క్రింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

33. వ్యవహారం అంటే ఏమిటి?

34. అకౌంటింగ్ ను నిర్వచించండి.

35. ఆవర్జా అనగా నేమి?

36. క్రింది వ్యవహారాలకు చిట్టా పద్దులు రాయండి.

| 2020 | | | Rs. |
|---|---|---|---|
| డిసెంబర్ | 1 | వ్యాపార ప్రారంభానికి తెచ్చిన నగదు | 50,000 |
| | 10 | రమాదేవి నుండి సరుకు కొనుగోళ్ళు | 25,000 |
| | 18 | మాధవ నుండి వచ్చిన చెక్కు | 10,000 |
| | 30 | జీతాల చెల్లింపు | 5,000 |

37. ఎదురు పద్దు అనగా నేమి?

38. వర్తకపు డిస్కౌంట్ అనగా నేమి?

39. అంకణా అనగా నేమి?

40. అంకణా వల్ల వెల్లడి కాని ఏవేని రెండు తప్పులను పేర్కొనండి.

41. సర్దుబాట్లు అనగా నేమి?

42. తరుగుదలను నిర్వచించండి.



www.eenadupratibha.net